
# 1,116/- రూపాయలు బహుమతి పొందిన కథ

ఆ ప్రాంతంపై అదుపు కోసం గత ఎనిమిది ఏళ్ళుగా భారత పాకిస్తాన్ దేశాలు యుద్ధం సాగిస్తున్నాయి. సియా పర్వత శ్రేణుల నుండి ఉభయ సైన్యాల మధ్య దాడులు, ఎదురు దాడులు జరుగుతున్నాయి.

ఆ ప్రాంతం పేరు 'సియాచిన్' అంటే 'గులాబీ వనం' అని అర్థం.




ఆ రోజు సాయంత్రం అయిదయింది. వాతావరణం భయానకంగా వుంది. విపరీతంగా మంచు కురుస్తున్నందువల్ల ఆ వేళ రేడియో కూడా మూగబోయింది. పనిచేయని కమ్యూనికేషన్ సెట్‌తో అవస్థ పడుతున్నాడు మిలట్రీ ఆఫీసర్ రఘురాం. అతను విడిచే ఊపిరి క్షణాల్లో గడ్డకట్టి స్పీకర్‌పై ఐస్ పొరలా కప్పేస్తోంది తప్ప తను మాట్లాడేది అవతలి వారికి వినబడడం లేదని అర్థమయ్యింది. విసుగ్గా బైటికి దృష్టి సారించాడు. ఈ వాతావరణం కొన్ని గంటల పాటైనా వుండవచ్చు. లేదా కొన్ని వారాల పాటైనా వుండచ్చు.

'టక్- టక్- టక్' శబ్దం వచ్చిన వేపుగా దృష్టి సారించాడు. 'సియాచిన్'కి కొత్తగా వచ్చిన పటేల్ కోడి గుడ్డుని పగలగొట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. రఘురాంకి నవ్వొచ్చింది.

"అది ఇప్పుడు ఈ వాతావరణంలో చచ్చినా పగలదు. అది చలికి రాయిలా బిగుసుకుపోయింది. అది పగలాలంటే ముందు దాన్ని వేడి చేయాలి" అన్నాడు. అతని మాట పూర్తి అయ్యీ అవ్వకముందే హెలికాప్టర్ వస్తున్న శబ్దం వినిపించింది. గుడారాల్లోంచి సైనికులందరూ ఆహార పొట్లాలు అందుకోడానికి హుషారుగా బైటికి వచ్చారు. హెలికాప్టర్ వచ్చిన రోజు వారికి పండగే.

రేషన్ తీసుకుని లోపలికొస్తూన్న రఘురాం- ఛటర్జీ బాధగా మూలగడంతో అతన్ని జాలిగా చూశాడు. అతను రెండు రోజుల నుండి 'పల్మొనరీ ఎడిమా' అనే వ్యాధితో బాధపడుతున్నాడు. శీతల వాతావరణానికి తట్టుకోలేక ఊపిరితిత్తుల్లో ద్రవాలు నిండిపోయి వచ్చిన వ్యాధి అది! బహుశా అతను బ్రతక్కపోవచ్చు. సాధారణంగా శీతల వాతావరణానికి జవాన్లను దశల వారీగా అలవాటు చేసి, క్రమంగా 'సియాచిన్' పైకి చేరుస్తారు. అయినా ఆరోగ్యవంతంగా వున్న వ్యక్తిని కూడా అకస్మాత్తుగా కబళించడానికి ఈ వ్యాధి పొంచి వుంటుంది.

రఘురాం అక్కడ వున్న అందరినీ పరి

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక 9-10-92


శీలనగా చూశాడు. బక్క చిక్కిన శరీరాలు, పీక్కుపోయిన మొహాలు, ఊడిపోయిన చర్మం, చిందరగా వున్న జుట్టూ, గుబురు గడ్డం మురికి దుస్తులతో... అరచేతిలో ప్రాణాలు పెట్టు కున్నట్టుగా వున్నారు. సాధారణంగా ఇక్కడి నుండి ప్రాణాలతో తిరిగి బయటికి వెళ్ళినవారు నరకం నుండి బయటపడ్డవారితో సమానం.

రఘురాం గాఢంగా నిట్టూర్చి బయటకి వచ్చాడు. వాతావరణం మెరుగు పడుతూ కొద్ది కొద్దిగా తెరిపినిస్తోంది. సైనికులం దరూ ఒకొక్కరే బయటికి రాసాగేరు. వారిలో ఉన్నట్టుండి హడావుడి మొదలైంది. వాతావ రణం బాగు పడితే వారికి మితిమీరిన పని వుంటుంది. గస్తీ కేంద్రాలకు కొత్త సరఫరాలు చెయ్యాలి. సైనికులందరూ పది మంది బృందా లుగా ఏర్పడి ఒక్కొక్కరూ పది కిలోల బరువు మోస్తూ నడవడానికి సిద్దమయ్యారు.

సైనికులు చాలా అప్రమత్తంగా ప్రయాణం చవలసి వుంటుంది. పాకిస్తానీలు ఈ ప్రాంతం లోనే కన్నేసి వుంటారు.

బృందాలన్నీ వెళ్ళిపోయాక, ఒంటరిగా మిగి లిన రఘురాం ఉత్తరం దిక్కుగా ప్రయాణించ సాగాడు. మినుకు మినుకుమనే నక్షత్రాల గుడ్డి వెలుతురులో మోకాలు లోతు మంచులో కూరుకుపోతూ రహదారి సంకేతాలు గుర్తు పడుతూ అడుగులో అడుగు వేస్తూ నడు స్తున్నాడు. ఈ అవకాశం కోసం అతడు పది రోజుల నుండి ఎదురు చూస్తున్నాడు. అక్కడికి పాకిస్తానీ ట్రాన్స్‌ఫారం కొన్ని మీటర్ల ఎత్తులో వుంది. దాన్ని బద్దలు కొడితే వారి మధ్య వున్న కమ్యూనికేషన్ తెగిపోతుంది. కానీ అది చాలా రిస్క్‌తో కూడిన పని. అందుకే తనే స్వయంగా దానికి పూనుకున్నాడు.

చుట్టూ కళ్ళు పొడుచుకున్నా కానరాని చీకటి! శత్రు దేశ సైనికుల భయం వల్ల లైట్లు లేకుండా ప్రయాణించవలసి వస్తోంది. ఈ విధంగా పధ్నాలుగు వందల అడుగుల ఎత్తైన మంచుకొండని ఎక్కడం ఎంత కష్టం?! అప్రయత్నంగా అతనికి తన ఇల్లు, భార్య, తల్లి గుర్తుకు వచ్చారు. అంతే! పట్టు సడలింది. అంత ఎత్తు మీద నుండి అఖాతంలోకి జారి పోసాగాడు. ఆధారం కోసం గాల్లో చేతులు చాచి ఊపాడు. ప్రపంచమంతా గిర్రున తిరుగు తోంది. అడుగు ఎత్తున్న మంచు దిబ్బపై పెద్ద శబ్దంతో పడ్డాడు. ఒక్క క్షణం విపరీతమైన బాధతో మెలికలు తిరిగి, తర్వాత శక్తి లేనట్లు అచేతనంగా వుండిపోయాడు. తన వెన్నెముక విరిగినట్టు అతనికి అర్థమైంది.




చుట్టూ ఆవరించుకున్న నిశ్శబ్దం చీకటి కన్నా ఎక్కువ భయంకరంగా వుంది. అడుగున మంచు బాధని మరింత ఎక్కువ చేస్తోంది.

ఇక తన మరణం ఖాయం. ఇంకో రెండు, గంటలో, మూడు గంటలో అంతే...!

అతని పెదవులపై విరక్తితో కూడిన నవ్వు మెరిసింది. తను వస్తాడని చూపు ఆనకపోయినా వీధి అరుగు మీద ఎదురు చూపుతో వేచియున్న ముసలి తల్లి రూపం గుర్తొచ్చింది.

తను జారి పడిన లోయ శత్రుదేశానికి చెందినదో, స్వదేశీ ప్రాంతమో అంత చీకట్లో తెలియలేదు.

బాధాకరమైన ఆలోచనల్ని పారద్రోలి, ప్రశాంతంగా మరణాన్ని ఆహ్వానించడానికి ఆయత్తమవసాగాడు. అంతలో క్రమంగా దగ్గరవుతున్న బూట్ల శబ్దం వినిపించింది. తల మాత్రం అతి కష్టం మీద తిప్పి చూడగలిగాడు.

చిన్న టార్చ్‌తో వస్తున్న గఫార్‌కి దూరంగా పడి వున్న ఆకారం మన్షి, జంతువో అర్థం కాలేదు. కొంతసేపటికి అది మనిషేనని గుర్తించాడు. కానీ ఆ ఆకారం అచేతనంగా పడి వుండడంతో అతను మరణించాడో లేదో ధృవపరచుకోడానికి రైఫిల్ గురిపెట్టి దగ్గరకు వస్తూ టార్చిలైటు మొహంలోకి వేశాడు. ఒక్కసారిగా లైటు కళ్ళల్లో పడేసరికి ఆ వెలుగు భరించలేక కళ్ళు మూసుకున్నాడు రఘురాం. ఆ వచ్చినది శత్రు దేశపు సైనికుడని గ్రహించాడు. ఇద్దరూ ఒకని వైపు ఒకరు అచేతనులై చూసుకున్నారు.

"ప్లీజ్! డోంట్ కిల్ మీ! ఐ మే డై విత్ ఇన్ టూ అవర్స్" గొంతు పెగల్చుకుని చెప్పాడు రఘురాం.

గఫార్ నెమ్మదిగా మోకాలి మీద అతని పక్కగా కూర్చుని అతన్నే పరిశీలనగా చూడసాగాడు. అతను కదలలేని ఆశక్తుడని గ్రహించాడు. రఘురాం పట్ల జాలి కలిగింది. ఈ లోపులో రఘురాం—

"ఫ్రెండ్!, మానవత్వం దృష్ట్యా నన్ను కొంచెం అర్థం చేసుకో! నేను కొద్దిసేపట్లో ఎలాగూ చనిపోతాను. అందువల్ల నన్ను కాల్చడం వృథా. ఈ చివరి క్షణాల్లో నాదొక చిన్న కోరిక. నాకు పరదేశంలో కాకుండా మాతృదేశంలో మరణించాలని వుంది. నా మాతృభూమిని ఆప్యాయంగా చేత్తో తడుముతూ, ముద్దాడుతూ మృత్యు దేవతని ఆహ్వానిస్తాను. దయచేసి నాకు ఈ ఒక్క సహాయం చేసిపెట్టు. నన్ను నా దేశంలో పడెయ్యి. నా శరీరాన్ని సరిహద్దు దాటించు. ప్లీజ్!" అభ్యర్థిస్తున్నట్టు అడిగాడు.

గఫార్ కూడా ఒక్క క్షణం చలించాడు. ఎంతో ప్రయత్నం మీద రఘురాం బరువైన శరీరాన్ని రెండు చేతుల్తో ఎత్తి భుజం పై వేసుకుని భారంగా సరిహద్దు వైపు అడుగులు వేయసాగాడు.

తూరుపు తెల తెలవారుతున్నట్లు ఆకాశం కొద్ది కొద్దిగా ఎర్రబారుతోంది. గఫార్ ఒకొక్క అడుగు వేస్తుంటే అతనికీ సరిహద్దుకీ మధ్య మన్న దూరం క్రమక్రమంగా తగ్గిపోతోంది. అతని మనసులో ఒక పవిత్రమైన భావన మెరిసింది.

'సారే జహాసె అచ్ఛా' అనుకున్నాడు.

దూరంగా వున్న భారత సైనికులు శత్రు దేశపు సైనికుడు తమ సరిహద్దు వైపుకు రావడం గమనించి అప్రమత్తమయ్యారు.

"గుడ్ బై మై ఫ్రెండ్" అంటూ సైనిక పద్ధతిలో గఫార్ సెల్యూట్ చేస్తుండగా అతని కనులు అప్రయత్నంగా చెమర్చాయి.

"థ్యాంక్స్" అస్పష్టంగా గొణిగాడు రఘురాం. గఫార్ భారమైన హృదయంతో వెనుతిరుగుతుండగా వెనక నుండి రైఫిల్ మోత వినబడింది.

"నో! డోంట్ షూట్ హిమ్" అని అరవసాగేడు రఘురాం. కానీ అప్పటికే ఒక తూటా గఫార్ మోకాల్లోకి దూసుకుపోయింది. ఒకటి గుండెని, మరొకటి నుదుటిని చీల్చింది. నోటి నుండి ఎటువంటి శబ్దం రాకుండా మౌనంగా సరిహద్దు మీద వున్న రఘురాం శరీరంపై అడ్డంగా కూలిపోయాడు.

దూరంగా వున్న సైనికులు వారిని సమీపించేసరికే వారి ఇరువురి అసువులు గాలిలో కలిసిపోయాయి. రఘురాం చేతిపై గఫార్ చేయి గట్టిగా బిగుసుకుని వుంది. గఫార్ గుండె నుండి కారుతున్న రక్తం సరిహద్దు గీతకి అటు వైపూ, ఇటు వైపూ కూడా పాకుతూ రెండు దేశాల నేలనీ పవిత్రం చేస్తోంది.

పెనవేసుకున్న వారి చేతులు 'మతమేదైనా, దేశమేదైనా మనసులు చేసే స్నేహానికి సాటి రావు' అన్నదానికి చిహ్నంగా నిలిచాయి.

మానవత్వానికి ప్రతీకగా ఇద్దరూ సరిహద్దు గీత మధ్య 'క్రాస్'లా పడి వున్నారు.

వారి రక్తం దేశాల మధ్య సరిహద్దుని చెరిపేస్తోంది. ●

## చెవిలో పెన్ను

### మా తాతలు నేతులు త్రాగారు

నిశిత ప్రజ్ఞకూ, విషయజ్ఞతకూ, మాట నేర్పరితనానికీ, పరిహాస శీలతకూ పేరు పడ్డ శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, ఆర్భాటాల్నీ అతిశయోక్తుల్నీ భరించేవాడు కాదు.

కబుర్లు చెప్పడం కాదు. క్రియ చేసి చూపించాలి అనే తత్త్వం ఆయనది.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో శాసనసభ్యుడిగా వున్నప్పుడూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా వున్నప్పుడూ మైసూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వున్నప్పుడూ ఆయన చేసింది అదే—




మాటల్లో కంటే చేతల్లో తన సామర్థ్యం చూపించేవాడు. పాత గొప్పలు చెప్పుకొని తృప్తి పడడం కాదు, మనసత్తా ఏదో చూపించాలి అనేవారాయన.

ఒక మారాయన ఒక రాజకీయ సభకి అధ్యక్షత వహించారు. ముఖ్య ఉపన్యాసకుడు, రాజాజీకి ప్రతిద్వంద్వీ, కామరాజ నాడార్‌కి రాజకీయ గురువూ అయిన సత్యమూర్తి.

సత్యమూర్తి తన ఉపన్యాసంలో "మన పూర్వులు సర్వజ్ఞులు, సర్వ శక్తి మంతులు, అనుపమ సత్త్వశాలులు, పరిపూర్ణులు, అద్భుతమైన సాంస్కృతిక నాగరిక జీవితాన్ని లోకానికి అందించిన వారు" అంటూ లేచి "నిజమే—వారు లోకానికి ఎన్నో మహత్తర విషయాలు అందించారుకాని, తమ సంస్కారాన్నీ సంప్రదాయాన్నీ అభివృద్ధి పరిచే యోగ్యమైన సంతానాన్ని మాత్రం అందించలేదు"

అన్నారు అంటే "మన మాటేమిటి సత్యమూర్తీ" అని అడిగినట్టు—తర్వాత సత్యమూర్తిగారు పాత గొప్పలు చెప్తే ఒట్టు.

— పోలాప్రగడ